ఓట్ల లెక్కింపును విజయవంతం చేయాలి

- త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాలు ప్రకటించాలి
- ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: జూన్ 4వ తేదీ నిర్వహించనున్న ఓట్ల లెక్కింపును విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేసుకోవాలని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆదేశించారు. ఎన్నికల ఫలితాల ప్రకటన విషయంలో ఏమాత్రం జాప్యం చేయకుండా భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాలను ప్రకటించాలన్నారు. ఐదు దశల్లో ఎన్నికలు జరిగిన రాష్ట్రాల సీఈవోలు, ఆయా నియోజక వర్గాల ఆర్వోలు, జిల్లాల ఎన్నికల అధికారులతో ఎలక్షన్ కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, డాక్టర్ సుఖ్బీర్ సింగ్ సంధుతో కలిసి సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ దశల వారీగా దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలను అందరి సమిష్టి కృషితో ఎంతో విజయవంతంగా జరుగుతోందని అభినందించారు. అదే స్ఫూర్తితో వచ్చే నెల 4 వ తేదీ నిర్వహించనున్న ఓట్ల లెక్కింపును విజయవంతం చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు రోజు ఈవీఎం లను భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద క్రౌడ్ మేనేజ్‌మెంట్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత పాస్ లేకుండా ఎవరినీ అనుమతించ వద్దన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పవర్ బ్యాక్ అప్, ఫైర్ సేఫ్టీ పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని, అత్యవసర ఆరోగ్య సేవలు అంద జేసేందుకు అంబులెన్సులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈవీఎంలలో పోల్ అయిన ఓట్ల లెక్కింపునకు సంబంధించి ఎన్నికల అధికారులు, సిబ్బందికి ముందస్తుగానే సరైన శిక్షణ ఇవ్వాలన్నారు. సుశిక్షితులైన ఎన్నికల సిబ్బందితో పాటు కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్ వంటి ఐటి పరికాలను ముందస్తుగా ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కౌంటింగ్ రోజు లెక్కించే ఈవీఎంలను ఎడాపెడా పడేయకుండా ఒక క్రమ పద్ధతిలో తీసుకురావడం, ఓట్ల లెక్కింపు పూర్తి అయిన అనంతరం 'లెక్కింపు పూర్తి అయింది' అని ఆయా ఈవీఎంలపై మార్కుచేస్తూ వెంటనే వాటిని సీల్ చేసి ఒక క్రమపద్ధతిలో సురక్షితంగా భద్రపర్చాలన్నారు. అనవసరంగా ఈవీఎంలను అటూ ఇటూ మూవ్ చేయవద్దని సూచించారు. ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌ఫర్ పోస్టల్ బ్యాలెట్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఇటిపిబిఎంఎస్)ను చక్కగా నిర్వహించాలని, వాటి లెక్కింపునకు సంబంధించి ప్రత్యేకంగా టేబుళ్లను, స్కానర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల ఫలితాలను ప్రకటించే విషయంలో ఏమాత్రం ఆలస్యం చేయవద్దని, డిస్‌ప్లే బోర్డుల ద్వారా ఎప్పటి కప్పుడు ఖచ్చితమైన ఎన్నికల ఫలితాలను ప్రకటించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు చిత్తూరు జిల్లా సచివాలయం లోని ఎన్ఐసీ నుండి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్ షన్మోహన్, జిల్లా జాయింట్ కలెక్టర్ 172-చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి శ్రీనివాసులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్, జెసిలు

బారికేడ్లు పటిష్టంగా ఏర్పాటు చేయాలి

- జేసీ, రిటర్నింగ్ అధికారి పి శ్రీనివాసులు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : స్ట్రాంగ్ రూముల నుండి ఈవిఎంలు కౌంటింగ్ హాల్‌కు తీసుకెళ్లడానికి, కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్‌కు వెళ్లే మార్గంలో సపరేటుగా బారికేడ్లు ఏర్పాటు చేయాలని జేసీ, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి శ్రీనివాసులు పేర్కొన్నారు. పూతలపట్టు మండలం, ఆర్‌విఎస్ నగరంలో ఎస్‌వి సెట్‌లో చిత్తూరు పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఈవిఎంలు భద్ర పరిరిచిన స్ట్రాంగ్ రూములను, ఓట్ల లెక్కింపు హాల్స్ ఏర్పాట్లను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు -2024 కు సంబంధించి ఎస్‌విసెట్‌లో ఓట్లు లెక్కింపు నిర్వహిస్తా మని తెలిపారు. స్ట్రాంగ్ రూముల వద్ద మూడు అంచెల భద్రత ఏర్పా టు చేయడం, ఓట్లు లెక్కింపు ప్రక్రియ పూర్తి అయ్యే వరకు గట్టి బందోబస్తు ఉంటుందన్నారు. పుంగనూరు, నగరి, జీడి నెల్లూరు, చిత్తూరు, పూతల పట్టు, పలమనేరు, కుప్పం అసెంబ్లీ నియోజక వర్గాలకు, చిత్తూరు పార్లమెంటు నియోజవర్గానికి విడివిడిగా ఓట్లు లెక్కింపు కేంద్రాల ను ఏర్పాటు చేశామని, ఓట్లు లెక్కింపు కేంద్రాలకు వెళ్లేందుకు ఈ విఎంలు తీ న ు కె ళ్లా డా ని కి అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు వెళ్లేందు కు ప్రత్యేకంగా బారికేడ్లు ఏర్పాట్లను పంచా యతీ రాజ్, ఆర్ అండ్ బి అధికా రులు సమన్వ యంతో చే యాలని ఆదేశించారు. ఓట్లు లెక్కింపు కేంద్రాలలో సిసి కెమెరాలు, కంట్రోల్ రూమ్‌లో టివిలు ఏర్పాటు చేయాలని కమ్యూనికేషన్ ఇంజనీరును ఆదేశించారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవిఎంలు, పోస్టల్ బ్యాలెట్స్ బాక్స్‌లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు, నగరి రిటర్నింగ్ అధికారులు చిన్నయ్య, వెంకట రెడ్డి, ఎస్ఈఆర్అండ్ బి ఉమామహేశ్వర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ ఈ చంద్రశేఖర్ రెడ్డి, కమ్యూనికేషన్ ఇంజనీరు జనార్ధన్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి పి శ్రీనివాసులు

కుక్క అడ్డొచ్చి అదుపు తప్పిన ద్విచక్రవాహనం

ఎఎన్ఎం వరలక్ష్మి మృతి

ఏఎన్ఎం వరలక్ష్మి (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి -తవణంపల్లి: ద్విచక్ర వాహనానికి కుక్క అడ్డు రావడంతో అదుపుతప్పి వాహనం వెనుక వైపున కూర్చున్న తవణంపల్లి ఎఎన్ఎం వరలక్ష్మి మృతి చెందిన సంఘటన తవణంపల్లి మండలంలో మత్యం క్రాస్ వద్ద సోమవారం ఉదయం చోటు చేసుకుంది. తవణంపల్లి ఎస్ఐ సుధాకర్ కథనం మేరకు.. వరలక్ష్మి (37) తవణంపల్లి మండలంలో సరకల్లో సచివాలయంలో ఎఎన్ఎంగా విధులు నిర్వహిస్తోంది. విధి నిర్వహణలో భాగంగా సోమవారం తవణంపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో సెక్టర్ మీటింగ్ నిమిత్తం ద్విచక్ర వాహనం పై తన భర్త మధుబాబుతో కలిసి బయలు దేరింది. మార్గ మధ్యంలో మత్యం క్రాస్ సమీపంలో కుక్క అడ్డు రావడంతో మధు బాబు సడన్ బ్రేక్ వేశారు. దీంతో వరలక్ష్మి వాహనంపై నుండి అదుపు తప్పి రోడ్డుపై పడటంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం అరగొండ అపోలో ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెంది నట్లు వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదం విషయమై వరలక్ష్మి తల్లి పద్మావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తవణంపల్లి ఎస్ఐ సుధాకర్ తెలిపారు. ఏఎన్ఎం మృతి పట్ల మండలంలోని వైద్య అధికారులు, సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఏఎన్ఎం వరలక్ష్మి మృతికి కారణం పని ఒత్తిడే..

చిత్తూరు డెస్క్: సచివాలయ ఏఎన్ఎం వరలక్ష్మి మృతికి పని ఒత్తిడే కారణమని ఏపీ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సచివాలయంలో మహిళ ఆరోగ్య కార్యకర్తలుగా ఉద్యోగాల్లో చేరిన వారికి ఒకపక్క ఎంపీడీవో పంచాయతీ సెక్రటరీలు మరోవైపు మండల వైద్యాధి కారులు చెప్పినా పనులు చేసుకుంటూ రెండు చోట్లా సమావేశాలకు హాజరు కావడానికి పరుగులు తీయడమే ఈ మృతికి కారణమన్నారు. సచివాల యాల్లో పని చేస్తున్న ఏఎన్ఎంలను వైద్య ఆరోగ్యశాఖకే అనుసంధానం చేయాలని కోరారు.

ఏనుగల దాడిలో విరిగిన కొమ్మలు

ఏనుగల దాడిలో రాలిన మామిడి కాయలు

మామిడి పంటలపై ఏనుగుల దాడులు

ప్రజాశక్తి -సదుం : మండల పరిధిలోని తాటి గుంట పాల్యేం గ్రామ పంచా యతీ పరిధిలోని చింతల వారిపల్లికి చెందిన మామి డి రైతులు తోటలపై ఆదివారం రాత్రి ఏనుగుల గుంపు దాడులు చేసిన సంఘటనలు సదుంలో సోమవారం వెలుగులోకి వచ్చాయి.చింతల వారి పల్లికి చెందిన చింతల నారాయణరెడ్డి, కె దేవేంద్ర రెడ్డి, ఎ రమణ, శ్రీరాములు అనే మామిడి రైతులకు చెందిన తోటలు సుమారు 15 ఎకరాల తోటలపై ఏనుగు లు గుంపు పడి మామిడి చెట్ల కొమ్మలు, ను విరిచివేశాయి. కాయలను ఇష్టానుసారం పెరికేయడంతో మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటి ల్లిందని రైతులు 'ప్రజాశక్తి'కి తెలిపారు. ఈ సంవత్సరం మామిడి పంట అంతంత మాత్రంగా వున్న సమయంలో మామిడి పంటలపై ఏనుగులు దాడి చేసి తీవ్రంగా నష్టం చేయడంతో మామిడి రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మాతృ మరణాల నివారణకు చర్యలు: కలెక్టర్

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్ : జిల్లాలో గర్భవతులు బాలింతలు (మాత) మరణాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలులో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఓ. ప్రభావతి దేవి,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి , డాక్టర్ పి. రావిరాజు లతో కలసి కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎండిఆర్ కమిటీ సమావేశం, జిల్లా మాతా మరణాల (ఎండిఆర్) పై ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, మెడికల్ ఆఫీసర్లు, ఏ యన్‌యంలు, ఆశా కార్యకర్తల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా ఏఒక్క గర్భవతి గాని, బాలింత గాని (మాత) మరణించ కుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత డాక్టర్లను ఆదేశించారు. ఎక్కడైనా మాత మరణాలు జరిగితే సంబంధించిన డాక్టర్లు పై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏయన్‌యంలు, ఆశా కార్యకర్తల గ్రామ స్థాయిలో నిరంతరం పర్యటించి గర్భవతులను గుర్తించి వారికి సరైన జాగ్రత్తలు వివరిస్తూ సకాలంలో వైద్య సేవలు అందిస్తే మాత మరణాలను తగ్గించవచ్చునని తెలిపారు. ఏరియా ఆసుపత్రిలో ను ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆసుపత్రులలో మందులు లేవని పేషంట్ల ద్వారా బయట నుండి మందులు తెప్పిస్తే, ప్రైవేటు డాక్టర్లు వద్దకు పేషెంట్లను పంపిస్తే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. డ్యూటీ సమయం లో ఏఒక్క వైద్య సిబ్బంది లేరని తెలిస్తే వారి పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గర్భవతులు, బాలింతలు మరణించకుండా ముందస్తు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న అంశాలపై డాక్టర్లు తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో యం డి ఆర్ కమిటీ సభ్యులుడాక్టర్ ఎస్. భువనేశ్వరి, గైనకాలజిస్ట్ తిరుపతి,డాక్టర్. ఉషాశ్రీ,ఎమ్‌డి డిజిఓ గైనకాలజిస్ట్. డాక్టర్.లతా పీడియాట్రిషియన్,డాక్టర్ సురేఖ, అనస్థీషియాలజిస్ట్,డాక్టర్ వీర అమరనాథ్, డాక్టర్ జానికి రావ్,ధనలక్ష్మి, మోహన్ బాబు, మెడికల్ ఆఫీసర్లు, పి హెచ్ సి ల డాక్టర్లు, ఏ యన్ యం లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల విధులకు హాజరు కాని 65 మందిపై చర్యలు

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: ఎన్నికల పోలింగ్ విధులకు హాజరు కాని 65 మందిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షన్మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికలు - 2024 పోలింగ్ నిర్వహణకు సంబంధించి పిఓ, ఏపిఓ,ఓపిఓ లు గా విధులు కేటాయించిన వారిలో ఎన్నికల విధులకు హాజరు కాని 228 మంది కి షోకాజ్ నోటీసులు జారీ చేయగా, వారిలో కొంతమంది ఇతర ఎన్నికల విధుల్లో పాల్గొన్నట్లు మరి కొంతమంది రాతపూర్వక సంజాయిషీ ఇచ్చారని దీనిలో సంతప్తికరంగా సమాధానం లేని 65 మందిని ఎన్నికల విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన కారణంగా ఎన్నికల నియమ నిబంధనల మేరకు వీరిని సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఎన్నికల అధికారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

అధికారులతో చర్చిస్తున్న జాతీయ మానవ హక్కుల కమిషన్ పర్యవేక్షకులు

సబ్ జైల్, వృద్ధాశ్రమం, శిశు విహార్‌ల సందర్శన

సేవలపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సంతృప్తి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం ఉదయం జిల్లా కు చేరుకున్న జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రత్యేక పర్యవేక్షకులు బాలకృష్ణ గోయల్ , కలెక్టర్ ఎస్ షన్మోహన్‌ను, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులును కలెక్టర్ ఛాంబర్‌లో కలిశారు. చిత్తూరు జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ప్రధాన ఆసుపత్రిలో అందించే వైద్య సేవలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, సమగ్ర శిక్ష ద్వారా అందిస్తున్న సేవలపై కలెక్టర్ తో చర్చించారు. చిత్తూరు జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో మొత్తం 67 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వున్నాయని అందులో గ్రామీణ ప్రాంతాలలో 52ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ పరిధిలో 15 ఆరోగ్య కేంద్రాలు వున్నాయని, ఇందులో 464ఎం ఎల్ హెచ్ పి లు, 612 ఏఎన్ఎంలు, 15 26 మంది ఆశా వర్కర్లు వైద్య సేవలు అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో 850 సాధారణ బెడ్స్, 190 ఐసీయూ ల ద్వారా 1560 మంది వైద్య సిబ్బంది ద్వారా వైద్య సేవలు అందిస్తు న్నామని, పాఠశాల విద్యకు సంబంధించి మధ్యాహ్న భోజన పథకంను 2,439 స్కూల్స్‌లో అమలు చేస్తున్నామన్నారు. భవిత కార్యక్రమంలో భాగంగా 672 మంది పిల్లలకు 31 కేంద్రాల ద్వారా ప్రత్యేక సేవలు అందిస్తున్నా మని కలెక్టర్ తెలిపారు.

నగరంలో ప్రత్యేక పారిశుధ్యం

- నీటి లీకేజీల నివారణ, పక్కగా క్లోరినేషన్
- వర్షాకాలం నేపథ్యంలో ముందస్తు చర్యలు
- కమిషనర్ డాక్టరు జె అరుణ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : రానున్న వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణ, నీటి సరఫరా, లీకేజీల నియంత్రణకు వారం రోజుల పాటు ముంద స్తు చర్యలు చేపట్టాలని నగర కమిషనర్ డాక్టరు జె అరుణ సంబంధిత ప్రజారోగ్య, ఇంజనీరింగ్ అధికారు లు, వార్డు కార్యదర్శులను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభం నేపథ్యంలో నగరంలో మొదటి దశలో ముందస్తుగా చేపట్టాల్సిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్ర మాలు, డ్రైనేజీల నిర్వహణ, నీటి లీకేజీలు, నీటి సరఫరా, సీజనల్ వ్యాధులు నియంత్రణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి నగరపాలక, వార్డు స్థాయిలో యాక్షన్ ప్లాన్ తయారీ, క్షేత్ర స్థాయిలో అమలు అంశాలపై వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ నగరంలో అన్ని మేజర్, మైనర్ డ్రైనేజీల్లో పూడిక తొలగించాలని, కల్వర్టర్లు, అండర్ పాస్లు, కెనాల్స్ లో పిచ్చి మొక్కలు తొలగించి వర్షం నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. షాపింగ్ కాంప్లెక్స్, మార్కె ట్లు, బస్టాప్స్ ఇతర జన సమర్థ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి, నీరు నిలవకుండా ముందస్తు చర్యలు చేప ట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో కాలువలు సిద్ధం చేయా లన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయాలని, స్ప్రెయింగ్, ఫాగింగ్ షెడ్యూల్ ప్రకారం చేయాలన్నారు. సెప్టిక్ ట్యాంక్ పైపులకు మెస్ లు బిగించాలని, సీజనల్ వ్యాధులు నియంత్ర ణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి వార్డు స్థాయిలో నీటి సరఫరా పైప్ లైన్లను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి లీకేజీలు లేకుండా చూడాలన్నారు. రోజువారీగా క్లోరిన్ పరీక్షలు నిర్వహించాలని, నీటి సరఫరా సక్రమంగా జరుగుతోందా.. లేదా? పర్యవేక్షించాలన్నారు. నగరం లోని నీటి శుద్ధి కేంద్రాలను డీఈలు, ఏఈలు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. వీధి దీపాల నిర్వహణ పక్కగా చేయాలన్నారు. వార్డు స్థాయిలో అడ్మిన్, అమినిటీ, శానిటేషన్, ప్లానింగ్, హెల్త్ కార్యదర్శులు సమన్వయంతో పని చేయడం ద్వారా వార్డుల్లో సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సహాయ కమిషనర్ రామకృష్ణుడు, ఎంఈ గోమతి, డీఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఏఈలు పాల్గొన్నారు.

వినోదం.. విజ్ఞానం..

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

ఒకప్పుడు వేసవి సెలవులు అంటే పిల్లలకు ఆనందంతో పాటు ఆటపాటలతో ఆహ్లాదాన్ని, ఆలోచనశక్తిని, దేహదారుఢ్యాన్ని అందించేంది. కానీ ఇప్పుడు సెలవులు అంటే కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్‌లతో కాలం గడపుతూ విద్యార్థులు మేథోశక్తిని కోల్పోతున్నారు. శారీరక శ్రమ లేకపోవడంతో అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నారు. పోటీ ప్రపంచాన్ని అందుకునేందుకు అటు కార్పొరేట్ విద్యాసంస్థలతో సహా, ఇటు తల్లిదండ్రులు సైతం పిల్లలను ర్యాంకుల వేటలో పడేసి, చదువే జీవితం అంటూ విపరీతమైన ఒత్తిడిని పెంచుతున్నారు. దీనిద్వారా విలువలను, మానవీయతను కోల్పోతూ భావిభారత పౌరులైన పిల్లలు బట్టి చదువులకు అలవాటు పడుతున్నారు. దీంతో విజ్ఞానానికి కూడా దూరమవుతుండడం శోచనీయం. పిల్లలను మనుషులుగా చూడకపోగా మార్కుల యంత్రాలుగా తయారు చేస్తుండడం బాధాకరం. ఇలాంటి తరుణంలో వేసవి సెలవుల్లో సైతం ఏదో ఒక కోర్సుకు శిక్షణ పేరుతో సెలవులను సైతం బట్టిచదువుల కొనసాగింపుగా, పిల్లలను విద్యాయంత్రాలుగా మార్చేస్తున్న వైనం.

ఈ నేపథ్యంలో వేమన విజ్ఞాన కేంద్రం విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు నడుం బిగించింది. చదువుతో పాటు సంస్కారం నేర్పిద్దాం.. అవకావం ఉన్న అన్ని కళలలో ప్రవేశాన్ని కల్పిద్దాం.. ఈ వేసవి సెలవులను ఇందుకు ఉపయోగించు కుందాం అని చెబుతూ, వేసవి సెలవుల్లో కొద్దిసేపు ఆట- పాట - మాట నేర్చుకుందాం రండి అంటూ పిలుపునిచ్చి, పిల్లలకు వినోదాన్ని పంచుతూనే విజ్ఞానాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టింది. తిరుపతి యశోధనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో పిల్లలకు 20మంది వివిధ రంగాల్లోని నిపుణుల చేత చెస్, పాటలు, డ్యాన్సులు, డ్రాయింగ్, పెయింటింగ్, స్పోకన్ ఇంగ్లీష్, ఇంగ్లీష్, తెలుగు తప్పులు లేకుండా రాయడం, దేశభక్తి గీతాలు, చేతిరాత మెలుకువలు, కథలు చెప్పడం, మ్యాజిక్, మ్యూజిక్, ఫన్ విత్ మ్యాథ్స్ బయోడైవర్సిటీ, కర్రసాము వంటి అనేక అంశాలపై నిపుణుల చేత శిక్షణ అందిస్తోంది. యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో వేసవి ఉక్కపోతను దృష్టిలో ఉంచుకుని సెంట్రల్ ఏసి గదుల్లో శిక్షణను ఇస్తోంది. ఏప్రిల్ 28వ తేది నుంచి జూన్ రెండో తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పలు రంగాల్లో తర్ఫీదు ఇస్తోంది. దీనికి విద్యార్థుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. పైగా శిక్షణ ప్రారంభించిన తక్కువ కాలంలోనే పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకునే మార్పు స్పష్టంగా కన్పించడంతో పాటు విలువలు పెంపొందించుకోవడంతో తల్లిదండ్రుల ముఖాల్లో సైతం సంతోషం వెలువిరుస్తుంది. వేసవిల్లో కూడా విద్యార్థులు శిక్షణ తీసుకునేందుకు ఎంతో ఆశక్తి చూపుతూ, ఆఫ్ డే కాదు, ఫుల్‌డే శిక్షణఇవ్వండి అంటూ నిర్వహకులను కోరుతుండడం గమనార్హం. వేసవి సెలవుల్లో తమలో దాగిని సృజన్మాతకతకు పదును పెట్టి, తమ సామర్థ్యాన్ని చాటుకున్న విద్యార్థులు, వారికి మంచి వా తావరణంలో శిక్షణ ఇచ్చిన నిపుణులు అభిప్రాయాలు వారి మాటల్లోనే.....

సైన్స్‌పై అవగాహన పెంచేలా కృషి..

- యుగంధర్ బాబు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, జన విజ్ఞానవేదిక.



విద్యార్థుల్లో సైన్సుపై అవగాహన పెంచేలా కృషి చేస్తున్నాం. మ్యాజిక్ ద్వారా సైన్స్‌లోని శాస్త్రీయతను తెలియజేస్తున్నాం. ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు తరుచూ శిక్షణ ఇచ్చేవాడిని, ఇప్పుడు అర్బన్ కేంద్రంలో కూడా శిక్షణ ఇస్తున్నా. గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లల కంటే అర్బన్ ప్రాంతంలోని విద్యార్థుల్లో కాస్త అవగహన మెండుగా ఉంది. కంప్యూటర్, సెల్‌పోన్లు, ట్యాబ్‌లు, టీవీల ద్వారా సైన్సు పట్ల కాస్త అవగాహన ఉండడంతో తాను బోధించే దాన్ని త్వరగా అవగాహన చేసుకుంటున్నారు. సైన్సులోని అంశాలపై శిక్షణతో పాటు ప్రయోగాలు చేపిస్తుండడంతో వాటిపై పిల్లలకు బాగా అవగాహన అవుతోంది. ప్రస్తుతం విద్యావ్యవస్థలో సైన్స్ ప్రయోగాలకు మరుగునపడుతున్నాయి. విద్యార్థులు ర్యాంకుల మోజులో పడేస్తున్నారు. ఇది సరైనది కాదు. పిల్లల్లోని సృజనాత్మకతకు పదును పెట్టాలి. సైన్స్‌ను సైన్స్‌గానే అర్థం చేసుకోవాలి.

విద్యార్థులను యంత్రాల్లాకాకుండా విజ్ఞానవంతులుగా మలచాలని

- నడ్డి నారాయణ, అధ్యక్షులు, వేమన విజ్ఞాన కేంద్రం.

వేసవి సెలవుల్లో పిల్లలు స్కూల్స్ కూడా లేకపోవడంతో ఎక్కువుగా సెల్‌ఫోన్లకు బానిసవుతున్నారు. దీంతో ఎక్కువుగా గదులకే పరిమితం అవుతూ పాజిటివ్ కంటే నెగిటివ్ అంశాల వైపే ఎక్కువుగా దృష్టి మళ్లిస్తున్నారు. పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుతూ జ్ఞానసంపదను వృద్ధి చేసేందుకు వేసవి సెలవుల్లో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం. గణితం పట్ల ఎక్కువ మంది పిల్లలకు భయం. ఆ భయాన్ని పోగొట్టేందుకు అందులో మెలుకవళలు తెలియజేస్తున్నాం. చెస్, స్పోకన్ ఇంగ్లీష్, కర్రసాము వంటి వాటితో పాటు ఆనందాన్ని పంచే పాటలు, ఆటలు, మ్యాజిక్‌లలో శిక్షణ ఇవ్వడం ద్వారా పిల్లలకు విజ్ఞానాన్ని అందిస్తున్నాం, ప్రస్తుతం తమ వద్ద 250 మంది విద్యార్థుల వరకు శిక్షణ పొందుతున్నారు.

పిల్లల్లో స్పందన పెరుగుతోంది..

-నెల్లూరు మునిలక్ష్మీ, శ్రీదివ్యాంగ్ సేవా కేంద్రం, వ్యవస్థాపకులు.

ప్రస్తుతం ఇస్తున్న శిక్షణను ఒత్తిడితో కాకుండా వినోదాన్ని పంచుతూ విజ్ఞానాన్ని అందించడం వల్ల పిల్లల్లో మరింత ఆశక్తిపెరిగి, సంపదన వస్తోంది. పిల్లల రోజువారి వ్యవహారాల్లో చిన్నచిన్న మార్పులు చేసుకునేలా చేస్తున్నాం. సెలవుల్లో 8గంటలపైన నిద్రలేచేవారు. ఇప్పుడు 5 నుంచి 6 గంటలకే నిద్రలేస్తున్నారు. నిద్రలేచిన తర్వాత వారి పనులు వారే చేసుకుంటూ తల్లిదండ్రుల పనుల్లో సైతం సాయం చేస్తున్నారు. ప్రేమ, ఆప్యాయతలను పెంపొందించుకుని, పెద్దల పట్ల, ఇంటికి వచ్చే అతిథుల పట్ల వ్యవహరించే తీరులో మార్పు తెచ్చుకుంటున్నారు. ఈ విషయాలను వారి తల్లిదండ్రులే నేరుగా వచ్చి చెప్పుతూ తమ శిక్షణ పట్ల ఆనందాన్ని వ్యక్తం చేయడం సంతోషంగా ఉంది.

మంచి డ్యాన్సర్‌గా ఎదుగుతా

వేసవి శిక్షణలో డ్యాన్సుపై మంచి శిక్షణ ఇస్తున్నారు. చిన్నప్పటి నుంచి డ్యాన్స్ అంటే ఇష్టం. చిన్నచిన్న పాటలకు డ్యాన్సు వేసేదాన్ని, ఇక్కడికి వచ్చిన తర్వాత పోక్, క్లాసికల్ డ్యాన్సులు బాగా ప్రదర్శిస్తున్నాను.

- బి.లాష్య, 8వ తరగతి. తిరుపతి.

మంచి హ్యాండ్‌రైటింగ్ నేర్చుకున్నాను..

వేసవి తరగతుల్లో నా చేతిరాతను మార్చుకుని మంచి హ్యాండ్ రైటింగ్‌ను పెంపొందించుకున్నాను. ఇక్కడ సార్లు ఇచ్చే ట్రైనింగ్ చాలా బాగుంది. ఇది నాకు ఎంతో ఉపయోగపడుతోంది.

- బి.ఉషశ్రీ, 8వ తరగతి, తిరుపతి.

చిత్రలేఖనంలో ప్రావీణ్యం

బొమ్మలు వేయాలంటే చాలా ఇష్టం. సమ్మర్ క్యాంప్‌లో మా మేడమ్‌లు ఇచ్చిన మెలకువళతో పెద్ద పెద్ద బొమ్మలను కూడా, అతి తక్కువ సమయంలోనే చాలా అందంగా వేసే ప్రావీణ్యం స్వంపాదించడం సంతోషంగా ఉంది.

-ఎం.వైష్ణవి, 8వ తరగతి, తిరుపతి.

చెస్‌లో రాణిస్తాను

సమ్మర్ క్యాంప్‌లో చెస్‌గేమ్‌లో ఎలా ఎత్తులకు పై ఎత్తులు వేయాల్లో బాగా అర్థమయ్యేలా శిక్షణ ఇచ్చారు. ఇప్పుడు చెస్ బాగా ఆడుతున్నాను. తప్పకుండా ఇందులో రాణిస్తాను.

-పి.వర్ష, 6వ తరగతి, తిరుపతి.

మ్యాజిక్ చేస్తాను

చిన్నప్పటి నుంచి సర్కాస్, ఎగ్జిబిషన్, మ్యాజిక్ షోలకు వెళ్లేదాన్ని. వాటిని చూసేదాన్నే తప్పా, చేసేదాన్ని కాదు. ఇక్కడకి వచ్చిన తర్వాత మ్యాజిక్‌లో శిక్షణ ఇచ్చారు. సైన్స్ పట్ల అవగాహన పెంచారు. ఇప్పుడు చిన్న చిన్న మ్యాజిక్‌లు చేస్తున్నాను.

- జి.మధులత, 6వ తరగతి, తిరుపతి.

ఇంగ్లీష్ బాగా మాట్లాడుతున్నాను

సమ్మర్ క్యాంప్‌లో స్పోకన్ ఇంగ్లీష్‌లో ట్రైనింగ్ తీసుకున్న తర్వాత ఇంగ్లీష్ బాగా మాట్లాడుతున్నాను. ఇంట్లో అమ్మనాన్నలు కూడా నాలో వచ్చిన మార్పు చూసి సంతోషిస్తున్నారు. ఈ ట్రైనింగ్ నాకు బాగా నచ్చింది.

- జి.నాగభార్గవి, 7వ తరగతి, తిరుపతి.

రికార్డులు లేని ద్విచక్ర వాహనాల సీజ్

పోలీసులు సీజ్ చేసిన ద్విచక్రవాహనాలు

ప్రజాశక్తి-పూతలపట్టు: ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛ నీయ సంఘట నలు చోటు చేసు కోకుండా ముందస్తు చర్యలో భాగంగా డిఎస్పి శ్రీనివాసరెడ్డి, సీఐ సుదర్శన ప్రసాద్ సమస్యాత్మక గ్రామాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహించి రికార్డులు లేని పది ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. సంబంధిత వాహనదారులు రికార్డులను చూపిస్తే వాహనాలను విడిచి పెడుతున్నారు. లేని పక్షంలో వాహనాలు సీజ్ చేస్తామని పోలీస్ అధికారులు తెలి పారు. రికార్డుల్లో చిన్నపాటి తప్పిదాలు ఉంటే అపరాధ రుసుం వసూలు చేసి పంపిస్తున్నామని వారు వివరించారు. మరిన్ని గ్రామాల్లో ఈ తనిఖీలు నిర్వహించి మండలంలో ఎలాం టి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటా మన్నారు. ఎన్నికల కోడ్ ఉన్న కారణంగా గ్రామాల్లో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రోడ్డుపై మురుగు

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి -చిత్తూరు డెస్క్: బంగారుపాలెం మండలంలోని తగ్గువారిపల్లి పంచాయతీ పద్మావతి నగర్‌లో మురుగు నీరు సిమెంట్ రోడ్డుపైనే ప్రవహిస్తోంది. ఈ రహదారి మీదుగానే సచివాలయం సిబ్బంది వెళ్లి రావాల్సింది వుంది. స్థానికంగా మురుగు నీరు ప్రవహిస్తున్నా పట్టించు కోకుండా కార్యాలయానికి వెళుతున్న కార్యదర్శి కంటికి ఇది కనిపించలేదా? అని పలువురు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. మురుగునీటి కారణంగా తాము పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగు నీటిని సిమెంట్ రోడ్డుపై నుంచి దూరంగా పంపిం చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరు తున్నారు.

రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

ఘనంగా గంగ జాతర

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం వల్లిగట్ల పంచాయతీలో ఆది, సోమవారాల్లో గంగ జాతర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం అమ్మవారి మట్టి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి కొత్తూరు వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద అమ్మవారిని ప్రతిష్ఠించారు. ఉదయం గ్రామంలోని మహిళలు అమ్మవారికి పొంగళ్లు సమర్పించారు. సాయంత్రం అమ్మవారి మట్టి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నీళ్లలో నిమజ్జనం చేశారు. వల్లిగట్ల గంగజాతరకు భారీ జనం హాజరయ్యారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

నంజంపేటలో గంగ జాతర వాయిదా

సోమల మండలం నంజంపేట పంచాయతీలో ఈనెల 28, 29 తేదీలలో నిర్వహించ తలపెట్టిన గంగ జాతరను జూన్ నెల 11, 12 తేదీలలో నిర్వహించనున్నట్లు గ్రామస్తులు దండోరా వేయించారు.

వికోట : మండల కేంద్రమైన వికోటలో వెలిసిన పెద్దపులి గంగమాంబ జాతర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయపదంగా ప్రతి సంవత్సరం నిర్వహించే పెద్దపులి గంగమాంబ వారి జాతరను ఆలయ ధర్మకర్త కార్తికేయ ఆధ్వర్యంలో పాలకవర్గం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాల అలంకరణతో పాటు భక్తుల సౌకర్యం కోసం చలువపందిళ్లు, క్యూ లైన్ లను ఏర్పాటు చేశారు. పట్టణ కూడళ్లలో ఏర్పాటు చేసిన దేవతా మూర్తుల కటౌట్లు ప్రజలను విశేషంగా ఆకర్షించాయి. సీఐ లింగప్ప ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వ్యాక్సిన్లపై అవగాహన కల్పిస్తున్న యాదమరి సి హెచ్ ఓ లక్ష్మీనారాయణ

ప్రతి ఒక్కరూ బీసీ వ్యాక్సిన్ వేయించుకోవాలి

ప్రజాశక్తి -చిత్తూరు డెస్క్: ప్రతి ఒక్కరూ బీసీజీ వ్యాక్సిన్ వేయించుకొని టీబి జబ్బు రాకుండా చూసుకోవాలని యాదమరి సి హెచ్ ఓ లక్ష్మీనారాయణ పిలుపు నిచ్చారు. సోమవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దిగువ గుట్ట కింద హరిజనవాడలో ప్రజలకు బిసిజి వ్యాక్సిన్ పై ఆయన అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు పైబడి న వారం దరూ బీసీజీ వ్యాక్సిన్ కి అర్హులన్నారు. మొదటగా 60 సంవత్స రాలు పైబడిన వారికి ఈ వ్యాక్సిన్ వేస్తున్నామని ఇందులో దీర్ఘకాలికవ్యాధులు ఉన్నవారు స్మోకర్స్ డ్రింకర్స్ తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేసుకోవాలన్నారు. వ్యాక్సిన్ వేసుకోవడం వలన 18 శాతం టీబి జబ్బు రాకుండా నివారిస్తున్నదని ఈ విషయాలను ప్రజలు అర్థం చేసుకొని బీసీజీ వ్యాక్సిన్ ప్రతి ఒక్కరూ వేసుకోవాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు అనసూయమ్మ లక్ష్మీపతి ఎం ఎల్ హెచ్ పి దిల్షాద్ మహిళా ఆరోగ్య కార్యకర్త అమ్ములు పాల్గొన్నారు.

దుకాణ దారులకు నేడు సెలవు

- మర్చంట్ అసోసియన్

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలో ఉన్న దుకాణాదారులకు నెలలో ఆఖరి మంగళవారం కావడంతో మర్చంట్ అసోసియేషన్ వారి చొరవతో వ్యాపారం కొనసాగిస్తున్న యజమానులకు కుటుంబ సభ్యులతో ఒక రోజైనా సంతోషం గడపాలని ఉద్దేశంతో నెలలో ఆఖరి మంగళవారం సెలవు దినం ప్రకటించారు. దీనికి లోబడి అందరూ మంగళవారం సహకరించాలని మండల మర్చంట్ అసోసియేషన్ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. అందరు సహకరించాలని వారు కోరారు.

పోలీసుల తనిఖీలు

ప్రజాశక్తి- కుప్పం : కుప్పం పట్టణ పరిధిలోని అమరావతి కాలనీలో ఎస్‌పి మణికంఠ చందోలు ఆదేశాల మేరకు కుప్పం డిఎస్పీ శ్రీనాథ్ పర్యవేక్షణలో స్థానిక పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. రికార్డులు లేని వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. రికార్డులు చూపించి వాహనాలను తీసుకెళ్లవచ్చని కుప్పం ఎస్ఐ సుబ్బారెడ్డి తెలిపారు. కాలనీ పరిధిలో ఎవరైనా కొత్త వారు వస్తే తమకు సమాచారం అందించాలని పోలీసు అధికారులు తెలిపారు.

మాసికా మహోత్సవ్ ఫెస్టివల్

ప్రజాశక్తి -చిత్తూరు డెస్క్: నగరి మున్సిపల్ పరిధి చింతలపట్టెడలో ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో కె.కృష్ణవేణి ఆధ్వర్యంలో మాసికా మహోత్సవ ఫెస్టివల్‌ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో కిషోర బాలికలతో మాట్లాడుతూ రుతుక్రమ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు శానిటరీ ప్యాడ్స్ వినియోగించడం గురించి అవగాహన కల్పించారు. అవగాహన ఏర్పరచుకున్న విషయాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్లు ఎస్. శంకరమ్మ, ఎంఎస్‌కే అలేఖ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, కిశోరబాలికలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి

- ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించండి
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: సార్వత్రిక ఎన్నికలు -2024 ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, పటిష్టంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షన్మోహన్ పేర్కొన్నారు.సోమవారం మధ్యాహ్నం జిల్లా సచివాలయం లోని సమావేశం మందిరంలో సార్వత్రిక ఎన్నికలు- 2024 ఓట్ల లెక్కింపు ప్రక్రియ కు సంబంధించి చిత్తూరు జిల్లా కు కౌంటింగ్ కేంద్రమైన ఎస్.వి. సెట్‌లో కౌంటింగ్ నిర్వహణ కు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లు, సంబంధిత అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ జాయింట్ కలెక్టర్, 72 – చిత్తూరు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి పి. శ్రీనివాసులు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లా లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకారం అందించారని, ఇదే సహకారాన్ని కౌంటింగ్ నిర్వహణ లో కూడా జిల్లా యంత్రాంగానికి అందించాలని తెలిపారు.ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు కౌంటింగ్ ప్రక్రియ కు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నా మన్నారు. సజావు గా కౌంటింగ్ నిర్వహణ కు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేపడు తున్నామని తెలిపారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాలకు సంబంధించి అసెంబ్లీ, పార్లమెంటు కు విడివిడిగా కౌంటింగ్ నిర్వహణ చేస్తున్నారని ప్రతి నియోజకవర్గానికి 14 టేబుల్స్ ఏర్పాటు చేశారని తెలిపారు. జూన్ 4న కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు వారి ఏజెంట్ల నియామకం ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో ఉన్న సందర్భంలో ప్రాధాన్యత క్రమంలో ఎన్నికల కమిషన్ తాజా నిబంధనల మేరకు గుర్తింపు పొందిన జాతీయ పార్టీల అభ్యర్థులు, గుర్తింపు పొందిన రాష్ట్ర పార్టీ అభ్యర్థులు, గుర్తింపు పొందిన ఇతర రాష్ట్ర పార్టీల అభ్యర్థులు ఇలా కౌంటింగ్ కేంద్రంలో స్థలం అందుబాటులో ఉన్న మేరకు నిబంధనలను అనుసరించి అనుమతించడం జరుగు తుందని,ఈ విషయంలో రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి కేటాయించబడ్డ సిబ్బందికి మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిందని, ఈనెల 28న జిల్లా పరిషత్ సమావేశ మందిరం నందు వీరికి శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరుగు తుందన్నారు.. దీనితోపాటు జూన్ 3న కౌంటింగ్ పరిశీలకుల సమక్షంలో సూపర్వైజర్లు, అసిస్టెంట్ సూపరువైజర్లు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమాల నిర్వహించడం జరుగు తుందన్నారు. జూన్ 4న కౌంటింగ్ కు పటిష్టమైన బందోబస్తు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని, ఆర్మ్డ్ పోలీస్, సిఆర్పిఎఫ్ బలగాలతో పక్కాగా శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ విషయంలో రాజకీయ పార్టీలు కూడా పూర్తి సహకారాన్ని అందివ్వాలన్నారు. ఓట్ల లెక్కింపు మరియు ఇతర ఎన్నికల విధులకు సంబంధించి 20 మందిని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా నియామకం చేశారని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పై ఎన్నికల సంఘం తాజా ఆదేశాలను కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.. ఈ మార్గదర్శకాలపై రాజకీయ పార్టీలు వారి ప్రతినిధులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్ఓ బి పుల్లయ్య,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులైన బహుజన్ సమాజ్ పార్టీ నుండి భాస్కర్, బిజెపి నుండి అట్లూరి శ్రీనివాసులు, సిపిఎం నుండి గంగరాజు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి భాస్కర్, పరదేశి, టిడిపి సి.ఆర్.రాజన్, సురేంద్ర కుమార్, రాహుల్, వైసిపి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ సప్లిమెంటరీ

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ సప్లిమెంటరీ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. సోమవారం ప్రథమ సంవత్సరం గణితం, బోటని , సివిక్స్ ఒకేషనల్ కోర్సులకు 53 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 51 మంది విద్యార్థులు హాజరయ్యారని ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు తెలిపారు. ద్వితీయ సంవత్సరం 27 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒకవైపు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తూ సాయంత్రం వేళల్లో అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమం కింద మండలం అంతా తిరుగుతూ పదవ తరగతి పాసైన విద్యార్థులను తమ కళాశాలలో చేర్చుకునేందుకు తల్లిదండ్రుల ద్వారా మాట్లాడి ఒప్పిస్తున్నామని తెలిపారు.

ఐదు నెలల చంటి బిడ్డతో వచ్చిన విద్యార్థిని

ఐదు నెలల చంటి బిడ్డతో విద్యార్థి

మండల కేంద్రంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు సోమల పంచాయతీ అడుసుపల్లె గ్రామానికి చెందిన జ్యోతి ఒకేషనల్ విద్యను అభ్యసించి మంచి మార్కులతో పాసై తిరిగి ఇంప్రూవ్‌మెంట్ కోసం పరీక్షలు రాస్తోంది. ఈ క్రమంలో ఐదు నెలల చిన్నారిని కళాశాలకు తీసుకొచ్చి తన అత్త సంరక్షణలో కళాశాల మధ్య ఉంచి పరీక్ష రాసి తిరిగి పరీక్ష పూర్తి కాగానే చంటి బిడ్డతో గ్రామానికి వెళుతోంది. దీనిపై ప్రిన్సిపాల్‌ను వివరణ కోరగా జ్యోతి తెలివైన చురుకైన విద్యార్థిని అని ఇటీవల జరిగిన పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిందని అయితే ఆ మార్కులు ఆ విద్యార్థికి సంతృప్తిని ఇవ్వకపోవడంతో మరిన్ని మార్కులు తెచ్చుకోవాలని ఇంప్రూవ్‌మెంటుకు ఫీజు చెల్లించి ప్రతిరోజూ సకాలంలో చంటి పిల్లాడిని తీసుకువచ్చి పరీక్షలు రాస్తోందన్నారు.

విద్యార్థిని 'ప్రజాశక్తి' మాట్లాడగా ఒకేషనల్ కోర్సులో నర్సింగ్ వైపు వెళ్లాలన్న కోరికతో తాను కళాశాలలో చేరి మంచి మార్కులతో పాసయ్యానని మరిన్ని మార్పులు

పరీక్ష కేంద్రం వద్ద కళాశాల ప్రిన్సిపాల్, పోలీసులు, వైద్య సిబ్బంది

చంటి బిడ్డతో పరీక్షా కేంద్రానికి హాజరైన జ్యోతి

తెచ్చుకోవాలన్న ఉద్దేశంతో ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలు రాస్తున్నానని తెలిపింది.

తన కోడలి కోరికను మన్నించి చదువుకోవాలన్న తన కోరిక మేరకు ప్రతి రోజూ కళాశాలకు ఆమె వస్తూ బిడ్డను సంరక్షిస్తూ ఉండడం హర్షించదగ్గ విషయం.

వేరుశనగ విత్తనాల పంపిణీ

బారులు తీరిన రైతులు

ప్రజాశక్తి-పూతలపట్టు: పూతలపట్టు మండలంలో వేరుశనగ విత్తనాల పంపిణీని సోమవారం ప్రారంభించారు. మండలంలో మొత్తం 16 ఆర్‌బికెలు ఉన్నాయి. సోమవారం పూతలపట్టు, పోలవరం, చిటిపిరాళ్ళ పంచాయతీల్లోని ఆర్‌బికెల్లో విత్తనాల పంపిణీని ప్రారంభించారు. మిగిలిన చోట్ల రైతులకు సంబంధించిన వివరాల నమోదు కొనసాగుతోంది. గత ఏడాది 3,800 మంది రైతులు విత్తనాల కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ ఏడాది ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. పూర్తి స్థాయిలో రైతుల వివరాల నమోదు పూర్తి కాకపోవడంతో అధికారులు అంచనాకు రాలేకపోతున్నారు. ఒక రైతుకు ఒక బ్యాగ్ మాత్రమే ప్రభుత్వం రాయితీ విత్తనాలను పంపిణీ చేస్తుండడంతో చాలా మంది రైతులు విత్తనాలు సరిపోవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధర అధికం కావడంతో రైతులకు విత్తనాల కష్టాలు తప్పేలా లేదు. గతంలో భూమి విస్తరణాన్ని బట్టి విత్తనాల పంపిణీ ఉండేది. ఈ మారు అలా కాకుండా రైతుకు ఒక బ్యాగ్ మాత్రమే అనడంతో చాలని విత్తనాల కోసం రైతులు మార్కెట్ల వైపు చూడాల్సి వస్తోంది.

వేరుశనగ విత్తనాల పంపిణీ కేంద్రం వద్ద నిరీక్షిస్తున్న రైతులు

దశల వారీగా విత్తనాల పంపిణీ

రైతులు వేరుశనగ విత్తనాల కోసం ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. దశల వారీగా విత్తనాలు అవసరమైన ప్రతి రైతుకు అందిస్తాం.. మండలానికి 1,620 క్వింటాళ్ల విత్తనాలు వచ్చాయి. అవసరమైతే మరిన్ని విత్తనాలను దిగుమతి చేసుకోవడానికి అవకాశం వుంది. రైతులు ఆయా ఆర్‌బికెలలో సమయం ఉన్నప్పుడు విత్తనాలు తీసుకోవచ్చు.

- మధురవాణి, మండల వ్యవసాయ అధికారి.

రైతు భరోసా కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి -సోమల: సోమల మండలంలోని పలు రైతు భరోసా కేంద్రాలను పశుసంవర్ధక శాఖ ఏడీ శ్రీనివాసులు నాయుడు సోమవారం తనిఖీ చేశారు. అనంతరం తన కార్యాలయంలో 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు ఈనెల 21వ తేదీ నుండి ఈటి వ్యాక్సిన్ పంపిణీ చేపట్టామని ప్రస్తుతానికి 80 శాతం వ్యాక్సినేషన్ పూర్తయిందని తెలిపారు. మిగిలిన 20 శాతాన్ని ఈ నెల 31వ తేదీ లోపు పూర్తి చేస్తామని తెలిపారు. నెత్తి పిడుగు వ్యాధి(చిటికె వ్యాధి) నివారణ కోసం ఈటి వ్యాక్సిన్ వేస్తారని 35 వేల డోసుల వ్యాక్సిన్ వచ్చిందని ప్రస్తుతం 28 వేల వ్యాక్సిన్లు వేస్తారని పేర్కొన్నారు. సోమల, సదుం, పులిచెర్ల, రొంపిచర్ల మండలాలలోనూ వ్యాక్సినేషన్ శరవేగంగా సాగుతోందన్నారు. అనంతరం పలు రైతు భరోసా కేంద్రాలలో రికార్డు లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు అందించారు. వ్యాక్సిన్ వేస్తున్న మరం గొల్లపల్లి, పార్వతి నగర్, సోమల హరిజన వాడ, ముండ్రి వారి పల్లి, చిన్న సోమల ప్రాంతాలను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో సదుం వైద్యాధికారి సుబ్రహ్మణ్యం, పెద్ద ఉప్పరపల్లి వైద్యాధికారి చందన ప్రియ, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఏడీ శ్రీనివాసులు నాయుడు

కౌంటింగ్ నిబంధనలు తప్పక పాటించాలి: డిఎస్పి

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: కౌంటింగ్ నిబంధనలు తప్పనిసరిగా రాజకీయ పార్టీలు పాటించాలని ఎన్నికల అధికారి వెంకట్‌రెడ్డి, నియోజకవర్గ భద్రతా ఇన్‌ఛార్జి డీఎస్పీ నరసింహమూర్తి అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయన అన్ని పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. కౌంటింగ్ ఏజెంట్ల నియామకం, కౌటింగ్‌లో పాటించాల్సిన నిబంధనలు తదితర అంశాలపై అవగాహన ఏర్పరిచారు. నగరి నియోజకవర్గానికి సంబంధిత కౌంటింగ్ పూతలపట్టు ఆర్‌కేఎం లా కాలేజిలో జరుగుతుందన్నారు. కౌంటింగ్‌లో 14 టేబుల్స్ ఉంటుందన్నారు. టేబుల్‌కు ఒకరు చొప్పున ఏజెంట్లను నియమించుకోవచ్చన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ముగ్గురు ఏజెంట్లను నియామకం చేసుకోవచ్చన్నారు. ఇలా పోటీ చేసిన ఒక్కో అభ్యర్థి 17 మంది ఏజెంట్లను నియమించుకో వచ్చన్నారు. వారిని ఏ నిబంధనల ప్రకారం నియమించుకోవాలో తెలిపారు. కౌంటింగ్ నియమావళిని పార్టీల నేతలకు సవివరంగా తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గానికి సంబంధిత అసిస్టెంట్ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

రిటైడ్ సిఐ భూకబ్జా

- ప్రశ్నించిన వారిపై కేసులు - బాధితుల ఆవేదన

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్: చిత్తూరు పోలీస్‌శాఖలో పని చేసి రిటైడ్ సిఐ రెడ్డప్ప భూ కబ్జాలకు పాల్పడుతూ ప్రశ్నించిన వారిపై క్రిమినల్ కేసులు పెడుతున్నారని పెనుమూరు మండలం సి రామాపురానికి చెందిన బాధితుడు జగదీష్ సోమవారం విలేకరులను ఆశ్రయించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు మాట్లాడుతూ తమకు 1969లో ప్రభుత్వం సర్వే నెంబర్ 54బార్ 5, 54 బార్ 3లో డికెటి భూమిని ఇచ్చిందని తాతల కాలం నుండీ సాగు చేసుకుంటున్న భూమిలో 25 సెంట్ల భూమిని రిటైడ్ సిఐ రెడ్డప్ప అక్రమించుకొని తమను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. అదే గ్రామానికి చెందిన కొందరు దళితుల భూములు సుమారు ఐదు ఎకరాలను ఆక్రమించుకొని ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు వాపోయారు. రిటైడ్ సిఐ కావడంతో పోలీసులు, రెవిన్యూ అధికారులు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఆదివారం రోజున తమ స్థలంలో జేసిబితో చదును చేస్తుంటే రిటైడ్ సిఐ ఫిర్యాదు మేరకు పెనుమూరు పోలీసులు జేసిబిని పోలీస్ స్టేషన్‌కు తరలించి తమపై అక్రమంగా క్రిమినల్ కేసులు పెడుతున్నట్లు తెలిపారు. అన్ని రకాల ధృవపత్రాలు కలిగిన తమ భూమిని అక్రమంగా కాజేయాలని చూస్తున్న రిటైడ్ సిఐ రెడ్డప్పపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

అక్కడ పశు వైద్యం అందని ద్రాక్ష

తూగుండ్రం సర్పంచ్ శ్రీబాబు వీడియో వైరల్

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం వెటర్నరీ ఆసుపత్రి లో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పశు వైద్యం అందని ద్రాక్షగా మారింది. గంగాధర నెల్లూరు మండలం తూగుండ్రం పంచాయతీ లో వెటర్నరీ ఆసుపత్రి ఉంది .ఈ ఆసుపత్రికి సుమారు ఎనిమిది పంచాయతీల రైతులు ఈ కేంద్రానికి పాడి ఆవులు, మేకలు, పొట్టేలు, గొర్రెలకు వైద్యం సరిగా అందించక సిబ్బంది నిర్లక్ష్యం చేయడంపై పలువురు పాడి రైతులు ధ్వజమెత్తున్నారు. తూగుండ్రం సర్పంచ్ శ్రీ బాబు వారి కుటుంబ సభ్యులు మేక మేపుతుండగా , ఆ మేకను కుక్కల దాడిచేసి గాయపరిచాయి. మొదటగా సర్పంచ్ తండ్రి మేకను తీసుకుని వెలితే ఆక్కడ కుక్క కాటుకు మందులు లేదనీ చెప్పారు. ప్రయివేటు గా మెడికల్ షాపులో మందులు తెస్తే వేస్తామని చెప్పగా , ఆయన మందులు తీసుకెళ్ళే లోగా సిబ్బంది ఆసుపత్రిని సిబ్బంది మూసేసి వెళ్ళి పోయారు. తండ్రితో కలిసి మేకను సర్పంచ్ శ్రీ బాబు వెళ్ళగా 12.30 గంటలకే వెటర్నరీ ఆసుపత్రి లో పనిచేసే సిబ్బంది ఎవరు లేకపోవడం, ఆసుపత్రికి బీగాలు వేయడం చూసి అవాక్కయ్యాడు. సంబంధిత విషయమై మీడియాకు తెలియజేశాడు పశు వైద్యసిబ్బంది నిర్లక్ష్యం , బాధ్యత లేకుండా విధులు నిర్వహించడం చూసి పై స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తానని చెప్పారు. సంబంధిత అధికారులు అధికారులు స్పందించి ఆస్పత్రి సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కోరారు.

కొడుకు పై తండ్రి కత్తితో దాడి

ప్రజాశక్తి-తవణంపల్లి:

మండలంలోని వెంగంపల్లిలో కుటుంబ కలహాల కారణంగా కుమారుడు పై తండ్రి కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. మండలంలోని వెంగంపల్లికి చెందిన మునిరెడ్డి ఆయన కుమారుడు మధుసూదన్ రెడ్డి ఇద్దరు కలిసి మద్యం తాగుతూ ఆస్తి విషయంపై చర్చించుకుంటూ తండ్రి ముని రెడ్డికి ఇద్దరు భార్యలు. రెండవ భార్యకు తన ఆస్తి రెండవ భార్యకు ఇవ్వాలనుకుంటున్నానని అనడంతో మొదట భార్య కుమారుడు మధుసూదన్ రెడ్డి ఎవరిని అడిగి రెండవ వివాహం చేసుకున్నావు? అనడంతో గొడవలు చోటుచేసుకున్నాయి. ఆదివారం రాత్రి ఇంటి వద్ద గొడవలు జరగడంతో తండ్రి ముని రెడ్డి ఇంట్లో ఉన్న కూరగాయలు కోసే కత్తితో కుమారుడు మధుసూదన్ రెడ్డి పై దాడి చేసి వీపులో పొడిచాడు. దీనితో అతనికి తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి చీలపల్లి సిఎంసి ఆసుపత్రికి తరలించారు.

వైసిపి ప్రభంజనాన్ని ఆపలేరు: వైసిపి

ప్రజాశక్తి-పెద్దపంజాణి:

రాష్ట్రంలో ఎన్ని పార్టీలు కలిసి వైసిపిపై పోటీ చేసిన వైసిపి ప్రభంజనాన్ని ఆపలేరని పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటే గౌడ్ అన్నారు. సోమవారం అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల అనంతరం మండలానికి చెందిన వైసిపి కుటుంబ సభ్యులతో లింగాపురం వద్ద ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యర్థులు ఎన్ని కుయుక్తులు చేసినా,రాష్ట్రంలో జూన్ 4 వ తేదీ ఎన్నికల్లో ఫలితాల్లో ఖచ్చితంగా వైసిపి ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని, రాష్ట్రంలో అదేవిధంగా పలమనేరులో గెలిచి 3 వ సారి వైసిపి జెండా ఎగరేయడం ఖాయమని వెంకటేగౌడ అన్నారు.ప్రజలు, వైసిపి కుటుంబ సభ్యుల సహకారంతో మనం అధికారంలోకి వచ్చిన వెంటనే గడిచిన ఐదేళ్లలో ఎలా అందుబాటులో ఉండి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జగనన్న నాయకత్వంలో ప్రజలకు అందించమో గెలిచిన తరువాత రాబోయే ఐదేళ్లలో మరిన్ని సంక్షేమ పథకాలను బడుగు బలహీన వర్గాలకు అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేస్తామని అన్నారు. మండల వ్యాప్తంగా వైసిపి శ్రేణులు ప్రజాప్రతినిధులు వైసిపి అధికారంలో రావడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నా సహకారం మీకు అందరికీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సలహా మండలి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి,మండల కన్వీనర్ బాగా రెడ్డి,వైసీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శంకరప్ప,నాగశంకర్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు హరినాథ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివాడి సురేష్, మండలంలోని సర్పంచులు, ఎంపిటిసీలు,మాజీ ఎంపీటీసీ ప్రసాద్ రెడ్డి, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి: ఎస్‌పి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

రోడ్డు నియమాలను పాటించండి, రేపటి జరిమానాలను తప్పించండి. ట్రాఫిక్ నియమాలు మీ రక్షణ కోసం, మీపై శిక్ష విధించేందుకు కాదని జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు సోమవారం ఒక ప్రటకటనలో పేర్కొన్నారు. మీ ప్రాణాలు కాపాడుకోవడం కోసం రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను అనుసరించడం అత్యంత ప్రాముఖ్యమని జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మైనర్లకు వాహనం ఇస్తే తల్లి తండ్రులకు, సంరక్షకులకు 25,000 రూ.లతో పాటుగా 3 సం.ల జైలు శిక్ష మరియు మోటారు వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు చేయడంతో పాటు త్రాగి వాహనాలు నడిపితే రూ.10,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష, ఏపి ప్రభుత్వం జీవో నెంబర్ 21 ఎంవి యాక్టు లోని సెక్షన్ 200 ప్రకారం సెక్షన్ లను సవరిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఈ నిబంధనలు జూన్ ఒకటో తేదీ నుండీ అమల్లో రానున్నట్లు తెలిపారు.

ఘనంగా విజయ్ బాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్:

నగరి పట్టణంలో టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి పెమ్మసాని సుమన్ నాయుడు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు నగరి దేశమ్మ గుడి వద్ద కేకు కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ నాయుడు, ఎంవి ఢిల్లీ బాబు, వంశి, లోకేష్ నాయుడు, రాజా పాల్గొన్నారు.

జెన్ ఫ్యాక్టరీని పరిశీలించిన విదేశీ ప్రతినిధులు

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు:

మండలంలోని గొల్లపల్లి వద్ద వున్న జైన్ ఫామ్ ఫ్రెస్ ఫ్యాక్టరీని సోమవారం విదేశీ ప్రతినిధులు సందర్శించి ఆ ఫ్యాక్టరీలో నిర్వహిస్తున్న కార్యకలాపాలను పరిశీలించారు. అంతర్జాతీయ ఫ్రూట్ యూనియన్ అధ్యక్షులు కీ స్కుల్స్ ఆధ్వర్యంలో పలువురు విదేశీ ప్రతినిధులు సభ్యులు ఫ్యాక్టరీలో మామిడి పల్ప్ తయారీ గురించి, రైతుల వద్ద మామిడి సాగు విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫ్యాక్టరీ ఆవరణలో విదేశీ ప్రతినిధులు మామిడి మొక్కలు నాటి నీళ్ల పోశారు. ఈ కార్యక్రమంలో జైన్ కంపెనీ కంపెనీ సీఈవో సువాన్ శర్మ , క్వాలిటీ హెడ్ సునీల్ గుప్తా, జైన్ కంపెనీ ఇండియా ఆపరేషన్ హెడ్ రోహన్ షా, జైన్ ఫ్యాక్టరీ మేనేజర్ షమీర్ శర్మ పలువురు ఫ్యాక్టరీ అధికారులు రైతులు పాల్గొన్నారు.

కబ్జాను అడ్డుకున్న తహశీల్దారు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం :

మండలంలోని పిళ్ళారి కుప్పం గ్రామ పంచాయతీ పిళ్ళారి కుప్పం గ్రామ రెవెన్యూ నెంబర్ 54 ములూరు చెరువు నుంచి వచ్చే కుటేరు వంకను మూలూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కబ్జా చేశారు. సమాచారం అందుకున్న మండల తహశీల్దార్ ఆల్ఫ్రెడ్ సోమవారం అక్రమాలను అడ్డుకొని ఒక హిటాచి, మూడు ట్రాక్టర్లను పోలీస్ సిబ్బందికి అప్పగించినట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఆల్ఫ్రెడ్ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ భూములను, కాలువలను, గుట్టలను ఎవరైనా కబ్జా చేస్తే స్థానికులు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మండలంలోని విచ్చలవిడిగా గ్రావెల్ తవ్వకాలు , అనుమతి లేకుండా గ్రావెల్ మట్టిని తరలిస్తే కఠిన చర్యలను తప్పవని హెచ్చరించారు.

ఘనంగా ద్రౌపది, ధర్మరాజుల కళ్యాణం

ప్రజాశక్తి - ఎస్ ఆర్ పురం :

తయ్యూరు పాయకట్టు అంకనపల్లి మహాభారతంలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల కళ్యాణం సోమవారం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా ఆలయ అర్చకులు కార్తికేయన్ మంత్రోచ్ఛారణ, మంగళ వాయిద్యాల మధ్య నిర్వహించారు. పరిసరాల ప్రాంతాల్లో గ్రామ ప్రజలు అమ్మవారికి అక్షింతలు వేశారు. చదివింపులు సమర్పించారు. అనంతరం యార్వ వంశస్థులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త యార్వలింగారెడ్డి, నిర్వాహకులు రామనాథ రెడ్డి దామోదర చారి, శంకర్ రెడ్డి, పురుషోత్తం వడియాలు, కుమ్మర గణాచార్యులు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ హెల్పర్ ఆకస్మిక మృతి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్:

యాదమరి మండలం వేపనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేస్తున్న అంగన్‌వాడీ సహాయకురాలు సుశీల సోమవారం అనారోగ్య కారణంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మమత, లీలావతి వాణి లతోపాటు పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సుశీల మృతదేహానికి నివాళులర్పించి అంగన్‌వాడీ యూనియన్ నుండి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

వారపు సంతలో అనాథ మృతదేహం

ప్రజాశక్తి -వెదురుకుప్పం, కార్వేటినగరం:

కార్వేటి నగరంలోని వారపు సంత ప్రాంగణంలో బాబురావు (70) అనాథ వృద్ధుడు సోమవారం మృతి.చెందాడు. ఇతను సుమారు 20 సంవత్సరాలుగా కార్వేటి నగరంలో బీడీ కార్మికుడిగా జీవనం సాగిస్తూ సంతలో జీవనం గడిపేవాడు. మృతి చెందారు. బాబురావు అనాథ మృతి గా స్థానికులు నిర్ధారించడంతో ఎస్సై వెంకటకృష్ణ సిబ్బందితో సంఘటన స్థానానికి చేరుకుని విచారించి గ్రామపంచాయతీ వారి ద్వారా దాన క్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు.